

## జిల్లా క్రీడాకారులు థైక్వాండో క్రీడలో రాణించాలి

మహబూబ్ నగర్ :జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జిల్లా తైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ బాబు మాట్లాడుతూ బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఎల్లో బెల్టు 15 మంది, ఎల్లో బెల్ట్ 1 ముగ్గురు, గ్రీన్ బెల్ట్ ఇద్దరు, బ్లూ బెల్ట్ ముగ్గురు, రెడ్ బెల్ట్ ఏడుగురు పొందినట్లు తెలిపారు. జిల్లా క్రీడాకారులు థైక్వాండో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభా చాటి పతకాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సాయిలు. ట్రెజరర్ ప్రవీణ్ కుమార్. సీనియర్ క్రీడాకారులు శంకర్, రాజు, భీమయ్య, నరేందర్ బాబు, రాజేష్,లయ,వీణ, నవదీప్, కార్తీక్,వెంకటకృష్ణమనాయుడు ,స్ఫూర్తి, రణధీర్, కీర్తి ,శశితేజ, ఎండి. ఫైజాన్ పాల్గొన్నారు.



## సీసీ డ్రైన్ పనులను ప్రారంభం



జడ్చర్ల : జడ్చర్ల మున్సిపాల్ పరిధిలోని 12 వ వార్డు లో గల బంగారు మైసమ్మ దేవాలయం ముందు సీసీ డ్రైన్ పనులకు మున్సిపల్ చైన్ పర్సన్ దోరెపల్లి లక్ష్మీ రవీందర్ ఆదివారం పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు ఆరు లక్షల మున్సిపాల్ నిధుల తో సీసీ డ్రైన్ పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రఘురాం గౌడ్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపతి రెడ్డి, సీనియర్ నాయకులు దోరేపల్లి రవీందర్, పాలాది రాంమోహన్, వార్డు పార్టీ అధ్యక్షులు రమణయ్య , ఇమ్మడి యాదయ్య, రాజు చారి,ఆంజనేయులు, మహేందర్, మాల్యాద్రి,నారాయణ,స్వామి, వెంకట రమణ, పాల్గొన్నారు.

# రియల్ భూములకు రెక్కలు

- బంగారం పిరం
- రెండు వేల నోట్ల రద్దుతో వినియోగ దారుల పరేషాన్
- పెళ్లీల సీజన్‌లో ప్రభుత్వ నిర్ణయం
- రెండు వేల నోట్లను నిరాకరిస్తున్న వ్యాపారులు
- ఇబ్బందుల్లో ప్రజలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పెళ్లీళ్లు పేరంటాలకు బంగారు కొనుగోలు చేయాల్సి ఉంది. కొంత మంది వినియోగ దారులు రూ. 2 వేల నోట్లు కల్గిన వారు బ్యాంకుల్లో మార్చుకోవడం కంటే..బంగారు కొనుగోలు చేయడం కోసమే మొగ్గు చూపుతున్నారు. ఉండే పెద్ద నోట్లు ఉండాలి లేదంటే బంగారు లేక భూములను ఖరీదు చేయాలని కోరుకుంటున్నారు.రెండు వేల నోట్ల ఉపసంహరణ తర్వాత అనేక మంది బంగారు కొనుగోలు చేయడానికి ఉత్సహం చూపుతున్నారు. అయితే కొనుగోలు చేయడంలో ఎవరికీ అశ్చర్యం లేదు. రెండు వేల నోట్లతో బంగారు కొనుగోలు చేయడానికి వెళ్లిన వారికి తులం రూ. 67 వేలకు పైగానే అమ్ముతున్నారు. సాధారణంగా బంగారు ధర 62,300లుగా ఉంది. అయితే రెండు వేల నోట్ల పుణ్యమా అని ధరలు అమాంతం పెరిగాయి. రైతులు, చిన్న వ్యాపారులు దాచుకున్న రెండువేల నోట్ల వల్ల అధిక ధరలతో ఇబ్బందులు పడుతున్నారు. మిత్తి లేకుండా దాచుకున్న డబ్బులు ఇంత నష్టం కలిగిస్తాయని ఎవరూ... ఊహించలేదు బంగారం ఫిరం కావడంతో వినియోగ దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**సాగు,రియల్ భూములు సైతం**

ఉమ్మడి జిల్లాలో రియల్ ఎస్టేట్, సాగు భూములకు రెక్కలోచ్చాయి. దాచుకున్న డబ్బులు ఇక చెల్లుబాటు కావన్న ఆందోళనతో కొంతమంది వినియోగదారులు డబ్బులను రియల్ ఎస్టేట్‌లో పెడుతున్నారు.దీంతో రియల్ వ్యాపారులు రేట్లను అమాంతం పెంచారు. మొన్నటి వరకు గజం రూ. 10 వేలు ఉండగా ఇప్పుడు రూ. 15 వేలకు పెరిగింది. ఈ ధరలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. దాచుకున్న రెండు వేల నోట్లను ఇప్పుడు పెట్టుబడిగా మార్చి వ్యాపారాలతో పాటు స్థిరాస్థిని కొనుగోలు చేస్తున్నారు. దీంతో పేదలు, సామాన్యులు ఇటు బంగారం గాని అటు రియల్ ఎస్టేట్ భూములను కాని కొనుగోలు చేసే స్థితిలో లేరు.

**2016లో రూ. 500, 100 నోట్లను నల్లధనం వెలికితీయడం పేరుతో రద్దు చేశారు. క్లీన్‌నోట్ విధానం కోసమే ఈనిర్ణయం తీసుకున్నామని రిజర్వుబ్యాంకు చెబుతోంది.ఎవరు ఎన్ని చెప్పినా... కేంద్రం, రిజర్వు బ్యాంకు తీసుకుంటున్న నిర్ణయాలు పేదలపై పెనభారం మోపుతున్నాయి.మరో నెలరోజుల సమయంలో పెళ్లీలు, శుభకార్యాలు జరుగనున్న సమయంలో రెండు వేల నోట్లను ఉపసంహరించుకోవడంతో బంగారంకు రెక్కలు వచ్చాయి. ముఖ్యంగా రెండు వేల నోట్లను దాచుకున్న వారు రియల్ రంగంలో భూములను ఖరీదు చేస్తున్నారు. దీంతో జిల్లాలో అంటు బంగారు, ఇటు సాగు,రియల్ భూముల ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి.**





### 2 వేల నోట్ల రద్దు వల్ల పేదలకే కష్టాలు

కేంద్రంలో బీజేపీ కనుసైగలో ఉండే రిజర్వు బ్యాంకు ఉపసంహరంచుకున్న రెండు వేల నోట్ల వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే బంగారు, భూములపై ప్రభావం పడింది. దాచుకున్న డబ్బును తెల్లదనంగా మార్చడానికి వ్యాపారులు ముందుకు వస్తున్నారు. దీంతో బంగారు, భూముల ధరలు పెరిగి సామాన్యుల నడ్డి విరిగేలా మారింది. ఇప్పటికైనా కేంద్రం ప్రజా ఉపయోగ పనులు చేయాలి తప్ప ఇలా ప్రజా వ్యతిరేక పనులు చేయరాదు.

ఎ, రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్ జిల్లా



## పాలమూరు విశ్వవిద్యాలయానికి సురవరం పేరు : మంత్రి

నవతెలంగాణ మహబూబ్ నగర్



పాలమూరు విశ్వవిద్యాలయానికి తెలంగాణ వైతాళికుడు, సంఘ సంస్కర్త, మహనీయుడు, మన జిల్లా వాసి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోతామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక బండమీదపల్లిలో ఉన్న రెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో ప్రతిష్టించిన సురవరం ప్రతాపరెడ్డి, యోగి వేమన, రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి రోజు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని మంత్రి తెలిపారు. సురవరం లాంటి గొప్ప వ్యక్తులు ఎన్నడూ తమ కులాల కోసం మాత్రమే పనిచేయలేదని... సమాజం మొత్తాన్ని తమ కుటుంబంగా భావించి తమ ఆస్తులను త్యాగం చేసిన మహనీయులన్నారు. తెలంగాణలో కవులే లేరంటే... చెంపపెట్టు సమాధానం ఇచ్చి గోల్కొండ పత్రిక ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి సురవరం అని అన్నారు. మన జిల్లాకు చెందిన అంతటి గొప్ప వ్యక్తి పేరును పాలమూరు యూనివర్సిటీకి పెట్టేందుకు తక్షణమే సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోతామన్నారు. సురవరం స్ఫూర్తిగా జిల్లాను అభివృద్ధి చేయడం, ప్రజలకు సేవ చేయడం ధ్యేయంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. మనిషిలో అహంకారం పోవాలి స్వార్థం ఉండకూడదని విశ్వ మానవులంతా తమ కుటుంబం అని చాటి చెప్పిన మహనీయుడు యోగివేమన అని తెలిపారు. రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు రాజ బహదూర్ వెంకట్రామారెడ్డి చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేనిదన్నారు. ఒకప్పుడు ఎకరా భూమి 10 లక్షలు కూడా విలువ చేయని భూములు... నేడు 10 కోట్లకు పైగా ధర పలుకుతున్నాయన్నారు. అమర్ రాజా పరిశ్రమతో పాటు త్వరలో రెండు పెద్ద కంపెనీలు వస్తున్నాయని... రాబోయే ఐదేళ్లలో కనీసం 30 వేల ఉద్యోగాలు కల్పిన జరుగుతుందని తెలిపారు..మహబూబ్ నగర్ రాజ బహదూర్ వెంకట రామారెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో పలు అభివృద్ధి పనుల కోసం రూ. 30 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. శంషాబాద్ విమానాశ్రయం వద్ద రెడ్డి హాస్టల్ కోసం సుమారు రూ. 1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని తెలంగాణ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కోసం తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సురవరం కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రెడ్డి సేవా సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతుల రాఘవరెడ్డి, కోశాధికారి వేపూరు రాజేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ధనుంజయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లు నరసింహారెడ్డి, కోశాధికారి పరమేశ్వర్ రెడ్డి, కవి ఎల్లూరు శివారెడ్డి, ప్రముఖ న్యాయవాది మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కొనసాగుతున్న చట్టబద్ధత లేని పాలన



- వట్టెం భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి
- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వట్టెం ప్రాజెక్టు భూసేకరణ మానవీయంగా లేదని చట్టబద్దత కూడా లేనందున 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఇంద్రకల్ గ్రామం నుంచి సీఎం కేసీఆర్ కు రాసిన బహిరంగ లేఖను విడుదల చేశారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన నాగర్ కర్నూల్ జిల్లా బిజ్నేపల్లి మండలం వట్టెం రిజర్వాయర్ ను పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా 27న పరిశీలించడం జరిగిందన్నారు. వట్టెం ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న అంకాన్ పల్లి తాండా, కారుకొండ తాండా, రామిరెడ్డి పల్లి తాండా, జీ గుట్ట తండా, అంకాన్ పల్లి గ్రామాల భూ నిర్వాసితులు ప్రాజెక్టు సందర్శన సందర్భంగా తమ సమస్యలు చెప్పుకున్నారు. వీరంతా దళిత, గిరిజన నిరుపేద ప్రజలే. వీరిపట్ల మానవీయ కోణంలో ఆలోచన చేసి భూమికి భూమి, ఊరికి ఊరు కట్టించడం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సి ఉండేదని తెలిపారు. యూపీఏ చైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ తీసుకువచ్చిన 2013 భూ సేకరణ చట్టం అమలు చేయకుండా ఈ దళిత, గిరిజనుల భూములను జీఓ నెంబర్ 123 ప్రకారం బలవంతంగా గుంజుకోవడం అన్యాయం. పేదలకు న్యాయం చేయకుండా భూములను తీసుకోవడం వారిని నైతికంగా చంపేయడంతో సమానమన్నారు. 2015 జూన్ 11న పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు భూత్పూర్ మండలం కరివెన వద్ద మీరు శంకుస్థాపన చేసిన సందర్భంగా హరిహర బ్రహ్మాదులు ఎదురైనా.. ఆరునూరైనా తల తాకట్టు పెట్టైనా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును 30 నెలల్లో కుర్చీ వేసుకుని కూర్చుని ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఏడేళ్ల అవుతున్నా ఇంకా 50 శాతం పనులు కూడా పూర్తీ కాలేదని పనులను పరిశీలించాక అర్థమైంది. ముంపునకు గురవుతున్న కుటుంబాల్లో ఇంటికో ఉద్యోగం ఇచ్చి.. నిర్వాసితుల కడుపు నింపాకే.. ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తా మని చెప్పారు. వట్టెం ప్రాజెక్టు సందర్శన సందర్భంగా నిర్వాసితులు తమ గోడు వెళ్లబోసుకున్న తరువాత... నాకు అర్థమైంది ఒక్కటే. శంకుస్థాపన సమయంలో మీరు చెప్పినదానికి.. ఇక్కడ జరిగిన దానికి పూర్తి భిన్నంగా ఉంది. మానవీ యతను వట్టెం ప్రాజెక్టు పునాదుల్లో సమాధి చేశారు. అందుకనే నోరులేని అమాయకులైన ఈ నిర్వాసితులు పక్షాన బహిరంగ లేఖ రాస్తున్నాను. వట్టెం ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ చేస్తున్నఅంకాన్ పల్లి తాండా, కారుకొండ తాండా, రామిరెడ్డి పల్లి తాండా, జీ గుట్ట తండా, అంకాన్ పల్లి నిర్వాసితులు మొత్తం దళిత, గిరిజన ప్రజలు నన్ను కలిసి.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇక్కడకు వచ్చి మా కడుపులు నింపాకే ప్రాజెక్టు పనులు మొదలు పెడతామని చెప్పారు. కానీ ఇప్పుడు మమ్మల్ని ఎండబెట్టి, రోడ్డున పడేసి ప్రాజెక్టు కట్టిస్తున్నాడని బాధితులు చెప్పారు. ఈ ప్రాజెక్టులో మొత్తంగా 4500 ఎకరాలు, 463కు పైగా నివాస గృహాలు.. నాలుగు తండాలు, క పల్లె ప్రాజెక్టులో సంపూర్ణంగా పోయాయి. ఈ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం, ఆర్ ఆండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సి ఉండగా.. జీఓ నెంబర్ 123 ప్రకారం పరిహారం ఇచ్చారని బాధితులు చెబుతున్నారు. భూమికి భూమి అడిగిన బాధిత నిర్వాసితులను జైలుకు పంపుతామని బెదిరించడం పూర్తిగా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. ప్రాజెక్టు భూ సేకరణ ముందు చేసిన సోషల్ ఎకనామిక్ సర్వేలో



అవకతవకలు జరిగాయని బాధితులు చెప్పడం జరిగింది. పద్దెనిమిదేళ్లు నిండిన 154 మందికి రీ హ్యాబిటేషన్ ప్యాకేజీ రాలేదని మా వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. కారుకొండ లోని సర్వే నెంబర్ 87లో 150 ఎకరాల్లో దళితులు కాస్తులో ఉన్నారు. అందులోని 20 ఎకరాలు కాస్తులో ఉన్నవారికి డబ్బులు ఇవ్వకుండా కొద్దిమంది దళారులు స్వాహ చేశారని బాధితులు చెప్పారు.మానవీయ కోణం లేకుండా భాధ్యతలేని ప్రభుత్వం ఊరికి ఊరు, ఉపాధి అవకాశాలు కల్పించకుండా, బలవంతంగా పోలీసులను ప్రయోగించి రాత్రికి రాత్రి ముంపునకు గురవుతున్న ఊర్లను ఖాళీ చేయించి ప్రాజెక్టు నిర్మాణం చేయడం మానవీయతను చంపేసినట్టే. ఎకరం, రెండెకరాల భూమి ఉన్న పేదలకు అదే జీవితం, అదే బతుకుతెరువు.. భవిష్యత్తు కూడా. వందల ఎకరాలున్న మీ లాంటి వారికి భూమి విలువ తెలియకపోవచ్చు. రెండుమూడెకరాలున్న పేదలు ఊరు, భూమి కోల్పోవడంతో వాళ్ల జీవితాలు తలకిందులై రోడ్డున పడతారు. బాధ్యత కలిగిన పాలకులు సరైన నిర్ణయాలు తీసుకోవాలి. మానవీయ కోణం లేని ఏ అభివృద్ధి అయినా.. యాంత్రిక సమానం అవుతుందే తప్ప.. సమాజ నిర్మాణం కాజాలదు. సమాజ హితం లేని ఏ అభివృద్ధి సంక్షేమ, శ్రేయోరాజ్యం కాలేదు. ముఖ్యమంత్రిగా మీరు ప్రజాశ్రేయస్సు పట్ల ఆలోచన చేసి.. వట్టెం రిజర్వాయర్ కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూమికి భూమి, ఊరికి ఊరు, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ బడులపై నమ్మకం కలిగేనా?

**ఏ దేశంలో నైనా పేదరికం పోయిందంటే బాగా అభివృద్ధి జరిగిదంటే దానికి ప్రధాన కారణం ప్రాథమిక పాఠశాల అని చారిత్రక సత్యం. సమాజంలోని ప్రజలు తమ సంపాధన తమ దగ్గర ఉన్న సంపదను ఎక్కువగా ఖర్చు చేసేది విద్యా, వైద్యం పైనే కావున విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.**

**ఆత్మకూరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన "ఊరు మనబడి" కార్యక్రమం కింద 12 రకాల మౌలిక వసతుల కోసం 7289.54 కోట్లు ప్రభుత్వం కేటాయించింది.ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రైవేటు బడులకు దీటుగా తయారు చేయడం. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడానికి ప్రభుత్వ బడులు పై ప్రజలకు నమ్మకం కలిగేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. మరి ఇది ఎంత వరకు సత్ఫలాలిస్తాయని వేచి చూడాలి.ఈరోజు ప్రపంచంలో అభివద్ధి చెందిన దేశమైన చైనా అగ్రస్థానంలో ఉండటానికి కారణం అక్కడి ప్రభుత్వం ప్రాథమిక విద్యకు పెట్టుబడి పై శ్రద్ధ వహించడమే.ప్రస్తుతం ఒక మండలం చూసుకుంటే మండలంలోని గ్రామాలలో అన్ని పాఠశాలల విద్యార్థుల సంఖ్య మరియు మండల కేంద్రం లేదా ఒక పట్టణ కేంద్రంలోని ప్రవేట్ పాఠశాల అన్నిటిలోనూ విద్యార్థుల సంఖ్య సమానంగా ఉంటున్నది అంటే ప్రైవేటు పాఠశాలలోనే విద్యార్థులు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవల సిబిఎస్ఈ సిలబస్ తో కొన్ని ప్రైవేటు శాలలు ప్రవేశ పెట్టడంతో వాటిలోకి తల్లిదండ్రులు , పిల్లలు భవిష్యత్తును చూసుకొని ఎక్కువ సంఖ్యలో అ పాఠశాలలో చేర్పిస్తున్నారు . ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా చర్యలు తీసుకుంటే ప్రభుత్వ బడులు ఉనికి కోల్పోకుండా, పెరిగే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు తెలిపారు.

**ప్రభుత్వ బడుల పై నమ్మకం ఎందుకు కోల్పోయినవి? :** గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రజలు ప్రభుత్వ బడులపై నమ్మకాన్ని కోల్పోయారు. ఎందుకనగా విద్యార్థులపై ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవడం లేదని ,మౌలిక సదుపాయాలు లేవని ,ప్రవేట్ మాదిరీ విద్యాభ్యాసం కొనసాగడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. ప్రభుత్వం ప్రజలు ప్రభుత్వ బడులపై కలిగేందుకు అనేక చర్యలు తీసుకోవాలని పలువురు కొరారు.

**నమ్మకం కలిగినందుకు తీసుకోవాల్సిన చర్యలు :**ప్రైవేట్ మాదిరి ఆకర్షణీయమైన మౌలిక సదుపాయాలు, ప్రతి తరగతికి ఒక గది, నర్సరీ నుండి పాఠశాల ప్రారంభించాలి.

**విద్యాబోధన :**ప్రభుత్వ బడిలో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడికి అన్ని



సబ్జెక్టులు వారి ఒక్కరే బోధిస్తారు ,ఉన్నత పాఠశాలలో ఒక సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉంటారు. ప్రైవేటులో ఒక సబ్జెక్టు ఒక ఉపాధ్యా యుడు ఉంటారు కావున ప్రభుత్వ పాఠశాలలో కూడా అదే మాదిరిగా ఉపాధ్యాయుల కేటాయించాలని అవసరమైతే విద్యా వాలంటీర్లను తీసుకోవాలి.గ్రామ దాతలు సహకారంతో విద్యా వాలంటీర్లు ఏర్పాటు చేసే విద్యాబోధన కొనసాగించాలి.

**అభ్యసన ప్రక్రియ :**ప్రభుత్వ పాఠశాలలు బోధన ఉన్నది ఉన్నట్లుగా బోధిస్తారని ప్రజల భావన, కానీ ప్రైవేటు పాఠశాలలు ప్రతి అంశాన్ని ప్రశ్న పద్ధతిలో బోధిస్తారు. అదే పద్ధతిని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రయత్నించాలని ప్రజలు కోరారు. ప్రవేట్ పాఠశాలలో మార్కులు ముఖ్యంగా భావించి కృషి చేస్తారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల విధాన పద్ధతులు మారవలసిన అవసరం ఉంది.

**పుస్తకాలు సామాగ్రి పంపిణీ :** ప్రభుత్వ పాఠశాలలో కేవలం ప్రభుత్వ కేటాయించిన వివిధ సబ్జెక్టు పుస్తకాలతో మాత్రమే బోధన జరుగుతుంది ,కానీ ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలతో పాటు విద్యకు సంబంధించిన వివిధ రకాల పుస్తకాలు మరియు వర్క్ బుక్కులు ,నిర్వహణ కొనసాగిస్తారు. అట్టి విధానాన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టాలి.

**ఉపాధ్యాయుల బాధ్యత :** ప్రభుత్వ ఉపాధ్యాయులు కొందరు బాధ్యతగా వ్యవహరిస్తున్నారని భావన ఉన్నది ,కావున అందరూ అంకిత భావంతో పనిచేయాలి, ప్రైవేట్ పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున కేటాయిస్తే మరియు పీరియడ్ ప్రకారం అనునిత్యం విద్యార్థి కేంద్రీకతంగా బోధన చేయడం జరుగుతుంది. ప్రైవేట్ పాఠశాలలు అర్హతలు తక్కువగా ఉన్న వేతనం పది ,పదిహేను వాళ్ల మాత్రమే, కానీ ప్రభుత్వ ఉపాధ్యాయులు 20,000 పైన నుండి ఉంటుంది. కానీ ప్రైవేటు పాఠశాలలోనే విద్య అందుతుందని ప్రజలు నమ్మకం కలుగుతుంది ప్రస్తుతం ఉన్న పరిస్థితిని పరిశీలిస్తే ప్రజలు ఎక్కువగా ప్రవేట్ పైనే ఆసక్తి చెబుతున్నారు. ప్రవేట్ పాఠశాలలో నిరంతర పరిరక్షణ,వేతనాలలో కోత విధిస్తారు, కానీ ఆ విధానం ప్రభుత్వపాఠశాలలో లేదు. ప్రవేట్ పాఠశాలలు జవాబుదారితనం ఎక్కువగా ఉంటుంది కానీ ప్రభుత్వ పాఠశాలలు జవాబుదారితనం తక్కువగా ఉంటుంది.

### ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పెంచాలి

విద్య అందరికీ సమానంగా అందించాలంటే ప్రైవేట్ పాఠశాలను నియంత్రించాలి, ప్రభుత్వ పాఠశాలలో బలుపేతానికి ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పెంచాలి. ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టాలి. పరిరక్షణ పెంచి ప్రభుత్వ బడుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి.

మహమ్మద్ యుసుఫ్ ,విశ్రాంత ఉపాధ్యాయులు ఆత్మకూరు

### ఉపాధ్యాయ ఖాళీలను నియమించాలి

"ఉపాధ్యాయ ఖాళీలను ఎప్పటికప్పుడు నియామకాలు చేయాలి మౌలిక సదుపాయాలు ప్రతి పాఠశాలకు పాఠశాలలు ఉండే విధంగా చూడాలి. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి. పర్యవేక్షించేందుకు సంబంధిత మండల విద్యాధికారులను నియమించాలి. తల్లిదండ్రుల కమిటీలు ఏర్పాటు చేయాలి.

బిఎం సత్యం, విశ్రాంత ఉపాధ్యాయులు ,ఆత్మకూరు.

## మనం సాధించిన విజయాల్లో తల్లిదండ్రులదే ప్రముఖ పాత్ర




మహబూబ్‌నగర్ : మనం సాధించిన విజయాల్లో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉంటుందని, వారు మనం ఉన్నత స్థానాల్లో ఉండాలని ఎంతో కష్టపడతారని మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్ , వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ కార్యదర్శి జాకీర్ అడ్వకేట్ అన్నారు. కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో 25వ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు వివిధ అంశాల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులు మన భవిష్యత్తు కోసం తమ జీవితాలను త్యాగం చేస్తారని అన్నారు. మన ఉన్నతిని చూసి తల్లిదండ్రులు ఎంతో గర్వపడతారని అన్నారు. అలాంటి తల్లిదండ్రులను మనం ఎంతో బాధ్యతగా, గౌరవ భాగంగా చూడాలని కోరారు. కింగ్ షోటోకాన్ క్లబ్ ఆధ్వర్యంలో 25 సంవత్సరాల నుంచి వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ ని అభినందించారు. ఈ వ్యాసరచన పోటీల్లో జూనియర్ విభాగము లో ఖాజా ఇష్ట్ ఖారుద్దీన్, అద్నాన్ బిన్ ఆబ్రార్, ఎండి అమాన్ అలీ, ఎండి. హనీఫ్, సబ్ జూనియర్ విభాగంలో మాత్విష్ మనాల్, మదీహ నూరిన్, షా యి స్తా మరియం, అష్న ఖనం, సీనియర్ విభాగంలో ఎండీ. ఫర్హాన్ అలీ, కీర్తన, శ్రీవల్లి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా కింగ్ షోటోకాన్ క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం ముగింపు వేడుకలను వచ్చే నెల 4వ తేదీన జిల్లా కేంద్రంలోని హెచ్ బి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కింగ్ షోటోకాన్ క్లబ్ ప్రతినిధులు రఫీక్ పటేల్, లక్ష్మణ్, హమీద్ అలీ, తిరుపతయ్య, నూర్ ఖాన్, ఈక్బాల్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## 'కిక్ బాక్సింగ్ లో రాణించాలి'



మహబూబ్ నగర్ : జిల్లా విద్యార్థులు కిక్ బాక్సింగ్ క్రీడలో ప్రతిభ చాటి రాణించాలని మున్సిపల్ కౌన్సిలర్ రష్మిత అన్నారు. ఆదివారం స్థానిక మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్లో ఒకరోజు ఉచిత కిక్ బాక్సింగ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణలో40 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు కిక్ బాక్సింగ్ జిల్లా అధ్యక్షులు కే రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రశ్మిత ప్రశాంత్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కిక్ బాక్సింగ్ క్రీడల్లో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని కోరారు. ముఖ్యంగా బాలికలు కిక్ బాక్సింగ్ లో మెలకువలు నేర్చుకొని, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ పోటీలో పాల్గొని విజయాలు సాధించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులను కోచ్ రవి కుమార్ ను అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అడ్వైజర్. ఎంఎస్ విజయ్ కుమార్, రిటైర్డ్ హెచ్ఎం వెంకట కృష్ణయ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ పై డిసిహెచ్ఎస్ అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు



మహబూబ్ నగర్ : కార్మికుల వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ లో కోతలు పెడుతూ కాంట్రాక్టర్ల జేబులు నింపుకుంటున్న దగుల్బాజీ కాంట్రా క్టర్లపై చర్యలు తీసుకోవాలని నీతి నిజాయితీగా ఉద్యమిస్తున్న తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ పై వనపర్తి డిసిహెచ్ఎస్ డాక్టర్.రాజ్ కుమార్ అనుచిత వాక్యాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ నేతలు జే.నరసింహ, రంగయ్యపద్మలు డిమాండ్ చేశారు. ప్రభుత్వాస్పత్రి కార్మికుల పొట్టలు కొడుతున్న కాంట్రాక్టర్లకు ఆగడాలకు ఆజ్యం పోస్తున్న వనపర్తి డిసిహెచ్ఎస్ డాక్టర్. రాజ్ కుమార్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని, అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివార ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో భోజన విరామ సమయంలో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు దేవి అలివేళ సునీత నాగలక్ష్మి పద్మ కవిత సంధ్య లక్ష్మమ్మ కవిత భాగ్యమ్మ లక్ష్మి, సత్యమ్మ, మంజుల, సబిత, జమున, భీమయ్య, యాదయ్య యుగంధర్ రెడ్డి, లోకేష్,నరేష్ పాల్గొన్నారు.



## క్రీడాకారులకు బహుమతులందజేత.,.

నవ తెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో బీసీ కాలనీ నందు గత కొన్ని రోజులుగా చిట్టెం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి 50,000 మరియుషీల్డ్ ను మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ అందజేశారు. రెండో బహుమతిని 25 వేలు మరియు షీల్డ్ ను వార్డ్ కౌన్సిలర్ యాదమ్మ తరఫున వార్డు మాజీ సభ్యులు గడ్డమీద శ్రీనివాసులు క్రీడాకారులకు అందజేశారు. అనంతరం టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఒక్కొక్కరికి ప్రత్యేక బహుమతులు అందజేయడం జరిగింది .కార్యక్రమంలో బహుమతి ప్రదాతలు ,క్రీడాకారులు,క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం వనపర్తి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ. నాగేంద్ర కుమార్, డీఈ నరేంద్ర కుమార్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ బిల్లులు చెల్లించని వారిసర్వీస్ కనెక్షన్లు తొలగించారు. ఇంకా పట్టణంలో విద్యుత్ బకాయిలు ఒక కోటిగా పైగా ఉన్నాయని వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎవరైనా బిల్లులు చెల్లించకపోతే వారి యొక్క కనెక్షన్ తొలగించడం జరుగుతుందన్నారు. కావున వినియోగదారులు బిల్లులు చెల్లించి అధికారులకు సహకరించాలని కోరారు .ఏ నరసింహ, సిబ్బంది పాల్గొన్నారు.

## హజ్ యాత్రికునికి ఘన సన్మానం



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ కీ చెందిన మైనారిటీ నాయకులు మూర్తుజా వారి బృందం హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిలా ప్రశాంత్, మార్కెట్ యార్డ్ మాజి డైరెక్టర్ మూలమళ్ళ వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ రాములు యాదవ్,కురుమూర్తి దేవస్థాన సభ్యులు శంకర్ యాదవ్, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు శ్రీనుజి, అమృత్ రెడ్డి, నాగేష్ రెడ్డి, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని బస్టాండ్ రోడ్డులో నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర ఆయన అభిమానులు జన్మదినం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ మండలాలను తీసుకొచ్చారని అదే విధంగా పేదలకు ఎన్నో పథకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ మాజీ సర్పంచ్ కట్టెల మండి రాములు, గాలి పంపు శ్రీనివాసులు ,జూరాల తిరుపతయ్య గౌడ్ ,ఖానాపురం గోవర్దన్ గౌడ్ ,జూరాల కుమార్, మేస్త్రి వెంకటన్న ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పై చదువులకు ఎమ్మెల్యే సాయం



నవతెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన టెంకాయల సంద శాంతన్న ఉమాదేవి దంపతుల కుమారుడు చెన్నైలో గ్రూప్ వన్ కోచింగ్ కు వెళు తుండగా..ఆ నిరుపేద కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి 25 వేలు ఆర్థికసాయం చేశారు. మట్టిలోనే మాణిక్యాలు ఉంటాయనీ.. నిరుపేద విద్యార్థులే ఉన్నత స్థాయికి ఎదుగుతారని సంద సాయి చరన్ గ్రూప్ వన్ ఉద్యోగం సాధించి..మీ కుటుంబానికి అండగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు.

## ఆలయ నిర్మాణానికి 10 లక్షలు మంజూరు .,



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని చంద్ర నాయక్ తండ గ్రామానికి ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మొదటి విడతగా అందుకు సంబంధించిన ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్స్ కాపీని గ్రామ సర్పంచ్ శిల్ప శంకర్ నాయక్ అందజేశారు .అందుకు గ్రామ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు .ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సీతమ్మ ,కృష్ణ నాయక్, మంగ్య నాయక్, స్వామి నాయక్, రాజు నాయక్, హనుమంతు నాయక్, రమేష్ నాయక్, తుల్జా నాయక్, పల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రంగవరంలో పల్లెనిద్ర

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని రంగవరం గ్రామంలో పల్లెనిద్ర కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి చేశారు.శనివారం రాత్రి గ్రామంలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ త్వరలో ప్రవేశపెట్టి గృహ లక్ష్మీ పథకం త్వరలో చేయడం జరుగుతుందని ఇల్లు లేని వారికి మూడు లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో రేషన్ షాప్ లేనందువల్ల గోపాల్దిన్నెకి వెళ్లి సరుకులు తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలోని రేషన్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వరరావు తూముకుంట సింగిల్ విండో చైర్మన్ మండల రైతు బంధు అద్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ జయసుధ యాదవ స్వామి, గోపాల్దిన్నె సర్పంచ్ విజయకుమార్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ నాయకులు ఎద్దుల, సురేందర్ రెడ్డి మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.



# సాదా బైనామాలకు పరిష్కారమెప్పుడు ?

- దరఖాస్తు దారులకు తప్పని నిరీక్షణ ?

నవతెలంగాణ - విపనగండ్ల

వీపనగండ్ల మండలంలో గోవర్దనగిరి , తూము కుంట, వీపనగండ్ల సంగినేనిపల్లి సంపత్ రావు పల్లి కొర్లకుంట కల్వరాల గోపాల్దిన్నె పుల్గర్ చర్ల బొల్లారం గ్రామాల నుంచి దరఖాసిదారులు 2019లో ఆన్లైన్లో, 82 2 మాన్యువల్ లో 746 దరఖాస్తులు చేసుకోవడం జరిగింది అని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు ఆయా గ్రామాలలో కొన్ని దరఖాస్తులను పరిశీలన చేశారు కొన్ని పెండింగ్లో పెట్టారు కానీ పూర్తిగా ఒకరి కూడా పరిష్కారం చూపి భూ హక్కులను కల్పించిన దాఖలు లేవని రైతులు పేర్కొంటున్నారు నాలుగైదు దశాబ్దాల వ్యవసాయ భూములు , స్థలాలను క్రయ, విక్రయాలు తెల్ల కాగితం పైన జరిగాయి ఆ తర్వాత కొన్ని స్టాంప్ పేపర్ల పైన రాసుకోవడం జరిగింది. తమ పూర్వీకులు ఇతరుల కు తెల్ల కాగితం పైన రాసుకున్న స్థలాలు విక్రయించినప్పుడు తమ జోలికి వచ్చేవారు కాదని కొంతమంది పేర్కొంటున్నారు కానీ ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి భూములకు ధరలు పెరగడంతో స్థిరాస్తి వ్యాపారం జోరుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరు సాగుతున్న తరుణంలో కొంతమంది దరఖాస్తుదారులు రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అదనపు డబ్బులు చెల్లించాల్సి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు తమ పేర్లు రికార్డులో ఉన్నాయని కొందరు తిరగబడుతున్నారు ఈ వివాదాలపై కార్యాలయాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేస్తున్న వారి సమస్యలు పరిష్కారం కావడం లేదు ఇటీవల ప్రభుత్వం ఇండ్ల స్థలాల సమస్యలు, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరించడానికి అనుమతులు ఇచ్చాయని, పోడు భూములకు పట్టాలు ఇవ్వడానికి శ్రీకారం చుట్టు ఉందని, అదేవిధంగా సాదా బైనామ దరఖాస్తు చేసుకున్న వారి భూ సమస్యలు పరిష్కరించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు మండలంలో ఆయా గ్రామాల వారిగా ఎంతమంది దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఈ పట్టిక లో ఉన్నాయి



**ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తేనే పరిష్కారం**

రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాదా బైనమాల దరఖాస్తుల పరిశీలన చేయటానికి ఆదేశాలు వస్తేనే తాము చేస్తామని తాసిల్దార్ పేర్కొన్నారు.

పాండు నాయక్,తహసీల్దార్

**ప్రభుత్వం సాదా బైనా మ దరఖాస్తులకు హక్కుపత్రాలు ఇవ్వాలి**

గ్రామాలలో దశాబ్దాల నుంచి రైతులు భూములు ఇళ్ల స్థలాలు క్రయవిక్రయాలు తెల్ల కాగితాల పైన, బాండు పేపర్ల మీద రాసుకోవడం జరిగిందని వీరికి ప్రభుత్వం గతంలో సాదా బైనామా దరఖాస్తులు ఆన్లైన్ లో చేసుకోమని చెప్పడం జరిగిందని కొంతమంది దరఖాస్తు చేసుకున్న నేటికీ వారికి హక్కు పత్రాలు ఇవ్వలేదని, ఇటీవలే ప్రభుత్వం ఎల్ఆర్ఎస్, ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ, పోడు భూములకు హక్కు పత్రాల మాదిరిగానే సదా బైనమా దరఖాస్తుదారులకు అవకాశం కల్పించాలి.

ఎండి, మహబూబ్ పాషా
రైతు సంఘం మండల కార్యదర్శి

తెలంగాణ పభుత్వం కొన్ని నెలల క్రిందట భూముల క్రమ రద్దీకరణ, ఎల్ఆర్ఎస్, పట్టాలు వంటి వాటికి పరిష్కారం చేయనున్నది. అయితే సాదా బాయి నామాలకు మాత్రం ప్రభుత్వం పరిష్కారం చూపకపోవడంతో దరఖాసిదారులు వారికి నిరీక్షణ తప్ప పరిష్కారం లేదు సాదా బైనమా కింద కొనుగోలు చేసిన భూముల కు యాజమాన్య హక్కులు కల్పించకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు చెందుతున్నారు ప్రస్తుతం సాగులో ఒకరు రికార్డులో మరొకరు ఉండడంతో రైతులు ఇతరుల నుంచి సమస్యలు ఎదుర్కొంటున్నారు వారి కొడుకులు కుటుంబ సభ్యులు వల్ల ఇతరుల నుంచి ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాదా బైనామాలపై వివాదాలు చుట్టుకుంటూ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతూ కోర్టులను ఆశ్రయించడం జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు .

**దరఖాస్తు చేసుకున్న పట్టిక నాలుగేళ్లుగా పరిష్కారం కావడం లేదు : శేఖర్ గోవర్ధనగిరి**

కొన్ని ఏళ్ల కిందట గ్రామంలో భూమి ఎక్కరా ఇరవై గుంటల భూమి ఇద్దరి రైతుల వి కొనుగోలు చేయడం జరిగిందని ఆ భూమిని సాదా కాయల మీద రాయించుకోవడం జరిగిందని సాదా బైనమా కింద దరఖాస్తు చేసుకోవడం జరిగింది అని నాలుగేలుగా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండలం మిరాసిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-96 సంవత్సరా విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పూర్వ ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగాధర్, కేశవులు, నాగరత్నం, ఖజమైనోద్దీన్, పరమేశ్వర్ లను శాలువా పులమలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆనాటి మధుర జ్ఞాపకాలను విద్యా ర్థులు ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, జబ్బార్,బషీర్, షర్ఫుద్దీన్, రాఘవేందర్ రెడ్డి, గోవింద్,నసీమ, శైలజ, ప్రతాప్ రెడ్డి, అలివేల, మన్సూర్ అలీ, యాదిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాగ్యమ్మ, మహేశ్వరి, పుష్పలత, భారత్, కురుమూర్తి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



**వీపనగండ్ల :** మండల కేంద్రంలోని ఆదివారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 2001- 2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనంను నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులు, నారాయణ, కృష్ణారెడ్డి , బిచల్పన్న గౌడ్, ఖాజా మైనుద్దీన్, పలువురు ఉపాధ్యాయులను ఘనంగా పూల మాల శాలువాలతో పూర్వ విద్యార్థులు సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఈ కార్యక్రమంలో వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు రవీందర్, చెన్న కృష్ణ, నారాయణ, ఎల్ల స్వామి, హరికృష్ణ ,రాఘవేంద్ర చారి, రవి గోపి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



అచ్చంపేట పట్టణంలోని శ్రీ శారద విద్యానికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థులు 1996 97 10వ తరగతి బ్యాచ్ ఆదివారం పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపు కున్నారు.గత 25 సంవత్సరాల క్రితం పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు , పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులతో చిన్ననాటి గుర్తులు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం పూర్వ విద్యార్థులు ఏ హెూదా లో, స్థాయిలో ఉన్నారో కుశల ప్రశ్నలతో ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. భవిష్యత్తులో ఒక సొసైటీగా ఏర్పడి పేద బీద పూర్వ విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ రుక్మారెడ్డి, ఉపాధ్యా యులు చంద్రశేఖర శర్మ రామచంద్ర రెడ్డి శంకర్, యాకుబ్ ,అలీ, రాజశేఖర్ రెడ్డి, యుగంధర్ గౌడ్ ,పూర్వ విద్యార్థులు ఇంతియాజ్ రహీం, రఫిక్ వినోద్ కుమార్,చంద్రకాంత్, రవీందర్ వేణుగోపాల్ ,సాజిద్, మన్సూర్ ఖాన్ శేఖర్, రిజ్వానా, రషీదా, శైలజ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ జాబితా ప్రక్షాళన..

- పబ్లికేషన్ జాబితా విడుదల జూలై 25 నుండి జూలై 30 వరకు కొనసాగించాలని ఎన్నికల సంఘం సూచన
- జూన్‌లో రెండో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు.,

నవ తెలంగాణ -ఆత్మకూరు

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ త్వరలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్ జాబితాను ప్రక్షాళన నవీకరించడం పై దృష్టి పెట్టింది. అందుకుగాను వివిధ నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారులకు, మండల అధికా రులకు ఓటర్ జాబితా సవరణ ప్రక్రియకు సంబం ధించిన నియమ నిబంధనలు, సూచనలు తెలియ జేసింది .అందుకుగాను మండలాధికారులు సంబంధిత బిఎల్ఓ (బూత్ లెవెల్ ఆఫీసర్లకు) సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఇట్టి సమావేశాలలో ఓటరు జాబితా సవరణ సంబంధించి వివరాలు తెలియజేస్తున్నారు. ఇంటింటికి బిఎల్వోలు ఈనెల మే 25 నుండి వచ్చి నేల జూన్ 24 వరకు ఇంటింటినీ పరిశీలించి ఆ ఇంటిలోని ఓటర్లను పరిశీలించాలని సూచించారు.

**కొత్త ఓటర్లకు నమోదు.,** 01.10.2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచు.ఓటర్ల రేసలైజేషన్ ప్రక్రియ ,జూన్25 నుండి జూలై 24 వరకు నిర్వహించాలని సూచించారు .

**డ్రాఫ్ట్ ఓవర్ జాబిత**



పబ్లికేషన్ జాబితా విడుదల జూలై 25 నుండి జూలై 30 వరకు కొనసాగించాలని ఎన్నికల సంఘం సూచించింది.

**ప్రత్యేక నమోదు కార్యక్రమాలు.,**

జూన్ లో రెండో శనివారాలు, మరియు రెండు ఆదివారాలలో సంబంధిత బిఎల్వోలు ప్రత్యేక నమోదు ప్రక్రియ కార్యక్రమం నిర్వహిం చాలని ఎన్నికల సంఘం సూచించింది. ఈ కార్యక్రమాలలో కొత్త దరఖాస్తులు కూడా స్వీకరి స్తారు. సవరణల కోసం సంబంధిత ఆధారం కలిగిన పత్రాన్ని నకలు ఇచ్చినట్లు వారు సరి చేస్తారు. అంతా యాప్‌లోనే, కొత్తగా ఓటరు నమోదు, తొలగింపులు, సవరించడం, అంతా ప్రస్తుతం బిఎల్ఓ లకు ఫోన్ లోఒక యాప్ ఇవ్వడం జరిగింది.ఆ యాప్ ద్వారా నమోదు సవరణ ప్రక్రియ కొనసాగిస్తారు.

**రాజకీయ పార్టీలకు సూచన.,**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు ప్రకారం ఇప్పుడు ఓటరు జాబితా సవరణ,నమోదు కార్యక్రమం కొనసాగుతుంది ,కావున ఆయా పార్టీల వారు పరిశీలించుకోవాల్సిన అవసరం ఉంది .ఎందుకంటే ఓటింగ్ రోజు ఎవరైనా ఓటు లేని సందర్భంలో అధికారులతో గొడవలకు దిగి అవకాశం ఉంది. కావున ఇప్పుడే ఆయాబూత్ లలోని ఓటర్ల జాబితాను సరిచూసుకోవాలి. ఓటు లేని వారికి కొత్తగా ఓటు నమోదు చేయించాలి. అదేవిధంగా ఒక నియోజకవర్గంలో ఒకే వ్యక్తి రెండు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తొలగించడం జరిగింది. అదేవిధంగా ఆధార్ అనుసంధానం కాని వారు కూడా ఉన్నారు.

**ఓటర్ నమోదుకు అధికారుల ఆమోదం అవసరం.**

ఒక ఓటరు కొత్తగా నమోదు అయినచో ముందుగా బి ఎల్ ఓ ఆమోదించి పై అధికారులకు పంపాలి , తర్వాత రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆమోదించి ఎమ్మార్వోకు ముందుకు పంపాలి ,ఎమ్మార్వో లాగిన్ నుండి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారికి ముందుకు పంపాలి ఆ తర్వాత నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి రాష్ట్ర ఎన్నికల సంఘం నమోదు అధికారికి పంపుతారు, ఈ ప్రక్రియ కొనసాగుతుంది .కావున ఓటింగ్ రోజు ఎవరైనా ఓటు లేని వారికి అప్పటికప్పుడు ఎలాంటి నమోదు ప్రక్రియ కానీ ఆ రోజు ఏమి చేయలేని పరిస్థితి కావున ఇప్పుడే సరిచూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది, కావున ఒకసారి ఓటర్ జాబితా పరిశీలించి ఇప్పుడే సరి చూసుకున్నట్లు అయితే పోలింగ్ రోజు ఎలాంటి గొడవలకు జరగకుండా ప్రశాంతంగా జరిగే అవకాశం కలదు.




## ఘనంగా విఠల్ రావు వర్ధంతి

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని బస్టాండ్ రోడ్డులో గల ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర పాలమూరు మాజీ పార్లమెంటు సభ్యులు విఠల్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ నాయకులు కే ప్రశాంత్ రెడ్డి సూచన మేరకు విఠల్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు జబ్బార్ మాట్లాడుతూ.. ఆయన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి, ఇక్కడి పేద ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన సేవలను గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో ఢిల్లీలో ఎర్రకోటపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు ఖా, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల రఘు ,మండల కార్యదర్శి మొబైల్ కాజా ,మాజీ యూత్ టౌన్ ప్రెసిడెంట్ నిరంజన్, సాయి రఘు ,నజీర్ ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోండి

నవ తెలంగాణ- ఆత్మకూరు



మదనాపురం పట్టణ మరియు వివిధ గ్రామాల ప్రజలు అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు అందరూ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోగలరని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓటర్ నమోదు లో భాగంగా ఈనెల 25 నుండి జూన్ 23 వరకు సర్వే చేపడతారని కావున అయితే ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.

## విద్యార్థికి ఘన సన్మానం



నవ తెలంగాణ -కొత్తకోట

కొత్తకోట మున్సిపల్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిమెంట్ సాయిల్ యాదవ్ కుమార్తె వర్షిని ఎంసెట్ ఫలితాలలో ఉత్తమమైన మార్కులు సాధించినందుకు బీఆర్ఎస్ నాయకులు అభినందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ చెన్నకేశవరెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ పద్మ అయ్యన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్టార్ ఆంజనేయులు, లాల్కోట రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో వరి కోత యంత్రం దగ్ధం

నవ తెలంగాణ -వీపనగండ్ల



షార్ట్ సర్కిల్ తో వరి కోత యంత్రం వరి కోత యంత్రం దగ్ధం అయిన ఘటన చోటు చేసుకున్నది. మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామానికి చెందిన పోచమోని శ్రీకాంత్ చెందిన వరి కోత యంత్రం గోపాల్ దిన్నె రిజర్వాయర్ ఎనక భాగంలో పంట పొలాలలో పెట్టి ఇంటికి రావడం జరిగింది. బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ వల్ల శనివారం రాత్రి అంటుకొని దగ్ధం అయ్యింది. సుమారు 20 లక్షలు నష్టం వాటిలినట్టు బాధితుడు పేర్కొన్నాడు



## భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారమివ్వాలి

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



**నవ తెలంగాణ- కందనూలు**

వట్టెం ప్రాజెక్టులో నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారమివ్వాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2013 భూ సేకరణ చట్టాన్ని తుంగలో తొక్కి 123 జీవో ప్రకారం పరిహారం చెల్లించడం పాలకులకు ప్రజల పట్ల బాధ్యత లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. అమాయకులైన ప్రజలు దళిత గిరిజనులు భూములు ఇండ్లను బలవంతంగా గుంజుకొని అడ్డువస్తే పోలీసుల బూట్లతో తొక్కించవచ్చని అనుకుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. నిర్వాసితుల కడుపు నింపాకే ప్రాజెక్టు పనులు చేపడతామని కేసీఆర్ మాట ఇస్తే తల తెగిన మాట తప్పడని ప్రగల్బాలు పలికిన సీఎం కేసీఆర్ ఇప్పుడు చేస్తున్నది ఏమిటని విమర్శించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ప్రాజెక్టు కింద భూమికి భూమి, ఊరికి ఊరు, ఇచ్చిన హామీ ప్రకారం ఇంటికో కొలువు, ఉపాధి అవకాశాలు కల్పించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వాసితులకు అండగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షులు నిరంజన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**నవ తెలంగాణ -వంగూరు**

మండలంలోని ఉప్పల్‌పహాడ్ గ్రామానికి చెందిన ఆర్యపెల్లి సాలమ్మ రమేష్ దంపతుల కుమారుడు ఆర్యపల్లి అరవింద్ గత కొన్ని నెలలుగా కడుపునొప్పి వ్యాధికిగురై దాదాపుగా రూ. 5లక్షల వరకు ప్రైవేట్ ఆస్పత్రి నిమ్స్‌లో చికిత్సచేయించారు. అతడికి వ్యాధి నయమవుతుందని అనుకునే సమయంలో నొప్పి ఎక్కువై మృతిచెందిన సంఘటన చోటు చేసుకున్నది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్యపల్లి బాలయ్య, నాయకులు శివాజీ, యుగంధర్, రంగాపూర్ నరేష్ తదితరులు ఉన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి



**నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి**

మండల కేంద్రంలో ఈ నెల 30న జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గణేష్‌రావు, రైతు సమ న్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని గంట్రావుపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం గుంటి శేఖర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో వెళ్లే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు భారీ ఎత్తున ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుతున్నామని, ఈ కార్యక్రమం జయప్రదం చేయడానికి కార్యాచరణలను కార్యకర్తలతో చర్చించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి ఇంకా కావాల్సిన అభివృద్ధిని గురించి చర్చించారు. ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చే యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల చంద్రయ్య, ఉమాపతిరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు చిల్ల కృష్ణయ్య, వెంకట్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టాల్స్‌కోసం దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప

**నవ తెలంగాణ -కందనూలు**

పట్టణంలోని బస్టాండ్ సమీపంలో జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మృగశిర కార్తి సందర్భంగా జూన్ 8 నుంచి 10 వరకు మూడురోజులపాటు చేప ఉత్పత్తుల ఆహార మేళ మత్స్యశాఖ వారిచే నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పది స్టాళ్లను ఏర్పాటుచేసి చేప వంటకాల్లో అనుభవం ఉన్న వారితో వివిధ రకాల వంటకాలను తయారు చేయి విక్రయించనున్నట్లు తెలిపారు. చేపలు, రొయ్యల వంటకాల తయారీలో మంచి అనుభవం ఉన్న మత్స్యకారులు, మహిళలు జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో స్టాల్స్‌కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకోసం కార్యాలయ సిబ్బంది శ్వేత 8125316307, మాత్య 889707 3207 ఫోన్‌నెంబర్లను సంప్రదించాలన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్**

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సింగోటంలో మాదాసి/మాదారి సహకార సంఘం భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖా భి వృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆ ర్ఎస్ నాయకులు, కుర్వ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లిన కారు



**నవతెలంగాణ- అచ్చంపేట రూరల్ :** ఉమామహేశ్వర దేవస్థానానికి హైదరాబాద్ వాస్తవ్యులు అకెల కృష్ణ చైతన్య స్వాతి, అంజనేయ శర్మ ఇద్దరు పిల్లలు, శ్రీశైలం దేవస్థానం దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఉమామహేశ్వరందేవస్థానం దర్శించుకుని తిరిగి వెళ్లే క్రమంలో కారు న్యూట్రల్ చేయడంతో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ కందూరీరు సుధాకర్ ఘటన స్థలానికి చేరుకొని ఆలయ సిబ్బంది సహకారంతో వారిని క్షేమంగా బయటకి తీసుకొచ్చారు. వారికి వేరే వాహనం ఏర్పాటు చేసి ఉమామ హేశ్వరం నుంచి హైదరాబాద్ పంపించారు.

## ఆర్థిక సాయం అందజేత

**నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి**

తమతోపాటు చిన్నప్పటి చదువుకున్న తోటి విద్యార్థిని హసీనా భర్త అనారోగ్యంతో బాధపడుతున్నట్లు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో తెలిసి న ఎంపీటీసీ బెత్తరి రేణుక నాగరాజు పదివేల ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇంత పెద్ద మనసు ఉన్న బెట్టరి రేణుక నాగరాజు తమ తోటి విద్యార్థులు విద్యార్థినీలు ఉపాధ్యాయులు అభినందించారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనోత్సవంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**వెల్దండ:** మండల పరిధిలోని అజీలపూర్‌లో శ్రీ శితలాంబదేవి బొడ్రాయి పున ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుని ఆశిష్యులు ఆ గ్రామ ప్రజలపై ఉండాలని, అందరూ సుఖశాంతులతో ఉండలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటేష్, ఎంపీటీసీ లక్ష్మమ్మ మల్లేష్, గ్రామ పెద్దలు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి



**నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్**

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు కల్వకుర్తి పట్టణంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్ తదితరులు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగుబలహీన వర్గాల ప్రజలకు రాజకీయ చైతన్యం ద్వారా రాజ్యాధికారం దక్కేందుకు కృషి చేశారని అన్నారు. ఆయన చేసిన సంస్కరణలతో ఎంతోమంది ఈ రోజు రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదిగారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

**నవ తెలంగాణ- కందనూలు**



జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంతోపాటు 21 రోజులపాటు జరిగే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆవిర్భావం దినోత్సవానికి సంబంధిత అధికారులు తమకు కేటాయించిన బాధ్యతల వారీగా పూర్తిచేయాలన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 3న రైతు దినోత్సవం ఉంటుందని అన్ని రైతువేదికల్లో సంబరాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. రైతువేదికలను మామిడి తోరణాలతో, పూలతో, విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించాలని తెలిపారు. రైతు వేదికల ప్రాంగణాల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 4న పోలీస్ శాఖ ద్వారా సురక్ష దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రంలో విద్యుత్ పరంగా సాధించిన ప్రగతిపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా అన్ని విద్యుత్ కేంద్రాలను విద్యుత్ దీపాలంకరణ చేయాలని సూచించారు. 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం ఉంటుందని తెలిపారు. 7న తెలంగాణ సాగునీటి దినోత్సవం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 8న ఊరురా చెరువుల పండుగ ఉంటుందన్నారు. ఇందులో సాయంత్రం అన్నిగ్రామ పంచాయతీల చెరువుల వద్ద అలంకరణ చేసి మైసమ్మకు, నీటికి పూజలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సామూహిక భోజనం ఉంటుందని తెలిపారు. గ్రామ పంచాయతీలు, నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ, మత్స్యకారుల వలలతో రైతులు, మత్స్యకారులు, మహిళలు ఊరేగింపుగా చెరువు కట్ట వద్దకు చేరుకొని ఉత్సవాలు నిర్వహించాలని తెలిపారు. జూన్, 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు, 10న సుపరిపాలన దినోత్సవం, 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం ఉంటుంద న్నారు. తెలంగాణ కవులు, కళాకారులతో కవి సమ్మేళనం నిర్వహించాల్సి ఉంటుం ది. 12న తెలంగాణ రన్ పోలీస్ శాఖ ఆధ్వర్యములో నిర్వహిస్తారు. 13న తెలం గాణ సంక్షేమ దినోత్సవం, 14న తెలంగాణ వైద్యఆరోగ్య దినోత్సవం ఉంటుంద న్నారు. 15న తెలంగాణ పల్లెప్రగతి, 16న పట్టణ ప్రగతి దినోత్సవ సంబరాలు ఉంటాయి. 17న తెలంగాణ గిరిజనోత్సవం, 18న తెలంగాణ మంచినీళ్ల పండగ ఉంటుంది. 19న తెలంగాణ హరితోత్సవం, 20న తెలంగాణ విద్యా దినోత్సవం, 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహిస్తారు. 22న అమరుల సంస్మరణతో దశాబ్ది ఉత్సవాలు ముగుస్తాయని తెలియజేశారు. ప్రతి శాఖ తమ శాఖకు సంబంధించిన దశాబ్ది ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ మనుచౌదరి, అద నపు కలెక్టర్ మోతీలాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తా : ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

**నవ తెలంగాణ- వెల్దండ**

నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం, వారి అభివృద్ధి కోసం పనిచేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిలోని భావితండా, పోచమ్మగడ్డ తండాలలో ఆదివారం ఐక్యతఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి పర్యటించారు. తండాకువిచ్చేసిన రాఘవేందర్ రెడ్డికి గిరిజనులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తండాలో పర్యటిస్తూ గిరిజన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకోరిక మేరకు సిలోను భావి తండా మున్నా సాత్ దేవాలయానికి గ్రిల్స్, బెడ్, ఆర్వో వాటర్ ప్లాంట్, తండా యువకుల కు క్రికెట్ కిట్లను అందిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచమ్మగడ్డ తండా హనుమాన్ ఆలయానికి మూడు రకాల వర్క్స్, యువకులకు క్రికెట్ కిట్లు అందిస్తానని రాఘ వేందర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు అనతి కాలంలోనే ఒక సోదరుడిగా ఒక బిడ్డగా ఆదరించడాన్ని జీవితంలో మర్చిపోనని ప్రజలు చూపిస్తున్న ప్రేమ అభిమానాలతో మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగ్లీ టాక్యనాయక్, మాజీ సర్పంచ్ మణిపాల్, వా ర్డు సభ్యులు ముత్యా రమేష్, లచ్చిరాం, లాలూ, సురేష్, లక్ష్మీపతి, రఘు, లక్ష్మణ్, పద్మ, పోచమ్మ గడ్డ తండా ఉపసర్పంచ్ శారద, లక్ష్మణ్, కిషన్, రవి, రాము, తుకా రం గోపాల్, మోహన్ తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం..

**నవ తెలంగాణ- వెల్దండ**

బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. ఎర్రవెల్లి గోకారం పర్యటనకు ఎమ్మెల్సీ నారాయణరెడ్డి వచ్చిన సందర్భంగా మా కాంగ్రెస్ కార్యకర్తలు రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళుతున్న సందర్భంలో కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతి నిధులు మా కార్యకర్తలపై దాడులు చేయడం హెచ్చరించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పా ర్టీ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులకు తమ సమస్యలను వివరించడం తప్పా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రమోహన్ రెడ్డి, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, పుల్లయ్య, ఎర్ర శీను, భరత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె

**నవతెలంగాణ- తెలకపల్లి**

వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు రూ. 26వేలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు ఆదివారం 42వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. 18 సంవత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సా మజికంగా సేవలు అందిస్తున్నామని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయ బద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షరాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజీ, అరుంధతి, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ, రజిత సైదమ్మ, భాగ్య పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

- టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల

**నవ తెలంగాణ -కందనూలు**

జిల్లా కేంద్రంలో ఆదివారం నందమూరి తారక రామారావు, సంవత్సరం జయంతి సందర్భంగా ఎస్సీ కాంప్లెక్స్ ముందుగల మెయిన్‌రోడ్‌లో రామారావు చిత్రపటం ఏర్పాటుచేసి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల మాట్లాడుతూ.. నందమూరి తారక రామారావు జీవితం స్ఫూర్తి దాయకమని తెలుగు చలనచిత్ర రంగంలో తిరుగులేని నటుడిగా అంతర్జాతీ యంగా ప్రేక్షకుల హృదయాలలో స్థిర స్థానం సంపాదించుకున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ప్రభంజనం సృష్టించిన ఘనత నందమూరి తారకరామారావుకు దక్కిందన్నారు. తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు కూడా చైతన్యవంతులై 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయక కార్యదర్శి బాలకృష్ణ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జాఫర్ జిల్లా ఉపాధ్యక్షులు రాము జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ, శివ, నాగరాజు, కురుమయ్య పాల్గొన్నారు.




## పార్టీకోసం కలిసికట్టుగా పనిచేయాలి

- నియోజకవర్గ ఇన్‌చార్జి దిలీపాచారి

**నవతెలంగాణ - తిమ్మాజిపేట**

అందరం కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేసి అధికారంలోకి తేవాలని నియోజకవర్గ ఇన్‌చార్జి దిలీపాచారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండలకార్యవర్గసమావేశం నిర్వ హించారు. ఈ సమావే శానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా యోజకవర్గ ఇన్‌చార్జి దిలీపాచారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు 9సంవత్సరాలు అభివృద్ధిచేసిన మోదీపాలన గురించి గుర్తుచేశారు. అందరం కలిసికట్టుగా పార్టీకోసం పనిచేసి అధికారంలోకి తేవాలని సూచించారు. మాజీ పార్లమెంట్ ఇన్‌చార్జి బుసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు యశ్వంత్, నాయకులు బాల్‌రెడ్డి, గోసుల బాలయ్య, దాచేపల్లి ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు పెర్కంపల్లి నారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, దళిత మోర్చా అసెంబ్లీ కన్వీనర్ లింగని వెంకటయ్య, బీజేవైఎం ముఖ్య అధికార ప్రతినిధి నిశ్వంత్, రాజప్ప, ఆనంద్, గోనెల శ్రీశైలం, హన్మంతు పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**నవ తెలంగాణ -వెల్దండ**

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నతపాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదోతరగతి పూర్తిచేసిన విద్యార్థులందరూ కలిసి జెడ్పీఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను, గడచిన రోజులను మరొకసారి నెమర వేసుకు న్నారు. అప్పటి పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరెడ్డి, చిన్న నరసింహారెడ్డి, రఘు రా ములు, శ్రీరాములు, వెంకట్ రెడ్డి, రమణయ్య లకు ఘనంగా సత్కరించారు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రవీంద్రాచారి, మట్ట వేణు, తోటసురేష్, తిరుగుడు రాజు, కొంగరి శివశంకర్, భీ మయ్య, సురేష్, భరత్, శేఖర్, వెంకటేశ్వర్లు, రాజు, వెంకట్, ఫాతిమా, లావణ్య ఊర్మిళ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ అండ

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభిలాష్ రావు



**నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి**

కాంగ్రెస్‌కోసం పనిచేసిన ప్రతి నాయకునికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా రంగినేని అభిలాష్ రావు అన్నారు. మండల కేంద్రంలోని కల్వకోల్‌లో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్‌హసన్ తొమ్మిది రోజుల క్రితం ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలిసిన అభిలాష్‌రావు ఆదివారం గ్రామానికి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాంగ్రెస్ నుంచి అందాల్సిన ఆర్థిక సాయం అందజేస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బాబా, వనపర్తి జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి మద్దిలేటి, కొల్లాపూర్‌టౌన్ జనరల్ సెక్రెటరీ గోపాల్, చిన్నమారు గ్రామ అధ్యక్షుడు అలిపిర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంటే శివన్న, హుస్సేన్, కారంగి ఈశ్వరయ్య, కోటకొండ నరసింహ, మహమూద్, శివ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**నవతెలంగాణ- కోడేరు**

మండలంలోని కుడికిల్ల గ్రామానికి చెందిన ఉద్యమనేత జంగం శివారులో గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎన్వీ ఫౌండేషన్‌చైర్మన్ నక్క వేణుగోపాల్‌యాదవ్ మృతుడి అంతిమ యాత్రలో పాల్గొని, మృతుడి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని ఖర్చులు నిమిత్తం రూ. 50వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దశరథం యాదవ్, ప్రజా ప్రతి నిధులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులకు సన్మానం



**నవతెలంగాణ- పెద్ద కొత్తపల్లి**

మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో 2021 -22 పదో తరగతి బ్యాచ్‌కు సంబంధించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని బెట్టరి రేణుక నాగరాజు ఎంపిటిసి మరియు పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలతో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తమతో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులతో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గోపాల్ రావు, వెంకటస్వామి, పోసన్న బాలిస్వరయ్య, మన్సూన్ మహమ్మద్, ఉపాధ్యాయులను మెమెంటోలతో, శాలువాలతో పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెట్టారి నాగరాజు ఎంపీటీసీ. శివ ప్రసాద్. పెంటయ్య స్ఫూర్తి, రజిత, స్వాతి, అనిత, సరిత, శైలజ, భవాని, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## లెజెండ్ ఏజెన్సీగుర్తింపు రద్దుచేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్




**నవతెలంగాణ -కందనూలు**

మెడికల్ కళాశాలలో ఉద్యోగాల కోసం ఈ ప్రాంతంలో చాలామంది నిరుద్యో గులతో దరఖాస్తు చేపించుకొని ఒక్క దరఖాస్తు దాదాపు రూ. 300 వసూలు చేసిన లెజెండ్ ఏజెన్సీ గుర్తింపు రద్దుచేయాలని సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎంమండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు సంవత్సరం క్రితం మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలకోసం లెజెండ్ ఏజెన్సీ ద్వారా దరఖా స్తులు తీసుకున్నారని, ఎవరూ డబ్బులు ఇస్తే వాళ్లకే ఉద్యోగాలు ఇచ్చారని అర్హులై న వారికి ఇవ్వలేదన్నారు. ఎవరూ వెళ్లిఅడిగిన వాళ్లకు కనీసమైన సమా ధానం చెప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మోసం చేసిన లెజెండ్ సంస్థపై అధికారులు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటస్వామి, ఖాదర్ పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులకు ఆర్థిక సహాయం

- సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

**నవతెలంగాణ- కల్వకుర్తి**

మండల పరిధిలోని కురిమిద్ద గ్రామం నుంచి కల్వకుర్తి వరకు రోడ్డు మరమ్మతులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో పర్య టించిన ఆయన దాదాపు రెండు లక్షల 50 వేల రూపాయలతో రోడ్డు మర మ్మత్తు పనులను చేపట్టేందుకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం చేపట్ట డంతో కురుమిద్ధ, జీడిపల్లి తదితర గ్రామాల ప్రజలు కల్వకుర్తి కి వెళ్లడానికి సౌకర్యం ఏర్పడుతుందన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ నాయకులు యూసుఫ్ బాబా స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శాంతిభద్రతల పరిరక్షణలో .. హోంగార్డ్‌ల పాత్ర కీలకం



**నారాయణపేట టౌన్ :** శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డ్‌ల పాత్ర కీలకం అని అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు అన్నారు. ఆదివారం ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు.. అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న బ్యాలెన్స్ హోంగార్డ్ ఆఫీసర్‌లకు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో హోంగార్డ్ దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డ్‌లకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే ఎస్పీ దృష్టిలో ఉంచితే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. హోంగార్డ్‌లు బాధ్యతగా విధులు నిర్వహించి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లో అన్ని రకాల విధులు నిర్వర్తించే వారు ఒక్క హోంగార్డ్ లు మాత్రమే అని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించే సమయంలో పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. వారు నిర్వర్తించే విధుల పట్ల రోల్ క్లారిటీ ఉండాలని, శాంతి భద్రతలు పరీక్షించడంలో హోంగార్డ్‌ల పాత్ర కీలకమని తెలిపారు. విధులు నిర్వర్తించే సమయంలో క్రమశిక్షణ, సమయపాలన అవసరం అన్నారు. నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు డేవిడ్, విజయకుమార్, ఆర్.ఎస్.ఐ ఇందిర,హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

- ఓబీసీ జనమోర్చ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**నారాయణపేట టౌన్ :** ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం అని ఓబీసీ జనమోర్చ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రీక వినయ మిత్ర యాదవ్ అన్నారు. ఆదివారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు సర్గీయ నందమూరి తారక రామారావు గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు దేశం పార్టీ నారాయణ పేట నియోజక వర్గ కో ఆర్డినేటర్ , ఓబీసీ జనమోర్చ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రీక వినయ మిత్ర యాదవ్ అధ్వర్యంలో నారాయణ పేట పట్టణంలోని సత్యనారాయణచౌక్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుప్రజల కీర్తిని దేశ నలుమూలల వ్యాపింప చేసిన మహ నీయుడు అని అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. తెలుగు దేశం పార్టీని స్థాపించి కూడు,గూడు, గుడ్డ, ప్రజలే దేవుళ్ళు, సమాజమే దేవాలయం అనే నినాదం తో కేవలం తొమ్మిది నెలలకే అధికారం చేపట్టి పేదవాడికి రెండు రూపాయలకు కిలో బియ్యం, పక్క గృహాలు, చేనేత దుస్తులు, మహిళలకు ఆస్తి హక్కు, గురుకుల పాఠశాలలు, పింఛన్లు, రైతుల అభ్యున్నతికి పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మండల వ్యవస్థ, బీసీలకు రాజకీయ అవకాశాలు, రిజర్వేషన్లు అమలు అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రభంజనం శృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే దామరగిద్ద మండలం కందేన్ పల్లిలో ఉపసర్పంచ్ రాములు యాదవ్ అధ్వర్యంలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నారాయణపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్ వినయ మిత్ర యాదవ్, మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జీ. శివకుమార్, ఉపాధ్యక్షులు వీరన్న ఆవిటి, మంగలి గోపి, శ్రీకాంత్ భోగం, బలిజ వీరన్న, సత్యనారాయణ గౌడ్, బాలాజీ యాదవ్, బస్సయ్య స్వామి, కిష్టప్ప, దామరగిద్దలో రాములు యాదవ్ ఉప సర్పంచ్, టీడీపీ పార్లమెంటు నియోజకవర్గ నాయకుడు శ్రీనివాస్, రాములు, మహేష్, శేఖర్, శమప్ప తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాము దగ్ధం..పదివేల నష్టం



**ఊట్కూర్ :** గడ్డివాము దగ్ధమై రూ.10వేల నష్టం వాటిల్లిన ఘటన మండలపరిధిలోని చిన్నపొర్ల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన విరాలు ప్రకారం వివరాలు ఇలా.. మండలంలోని చిన్నపొర్ల గ్రామానికి చెందిన చిన్న సంజీవ్ పొలం దగ్గర గడ్డివాము నిలువ ఉంచారు. గడ్డివాముకు ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించడంతో చుట్టుపక్కలవారు గుర్తించి చిన్న సంజీవ్ కు సమాచారం అందించారు. అప్పటికే చిన్న సంజీవ్ వేరే గ్రామంలో పని నిమిత్తం వెళ్లాడు. ఈ విషయం తెలుసుకుని వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేసినప్పటికీ గడ్డివాము పూర్తిగా కాలిబూడిదైందని బాధిత రైతు పేర్కొన్నారు. దాదాపు పదివేల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కారును ఢీకొట్టిన అంబులెన్స్



**ధరూర్ :** కారును అంబులెన్స్ ఢీకొట్టిన ఘటన జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఆదివారం చోటుచేసుకుంది. అంబు లెన్స్ బ్రేకులు ఫెయిల్ కావడంతో మరొక కారుని గుద్దడానికి పోయి కలెక్టర్ ఆఫీస్ ప్రహరీని ఢీకొని అక్కడే నిలిచిపోయింది. అంబులెన్స్ డ్రైవర్ చాక చక్కగా వ్యవహరించడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

## ఆగిన బైకును ఢీకొన్న మరో బైక్



**ధరూర్ :** ఆగిన బైకును మరో బైక్ ఢీ కొట్టిన ఘటన గద్వాల పట్టణం నోబుల్ స్కూల్ సమీపంలో రాయచూరు రోడ్డుపై ఆదివారం చోటు చేసుకుంది. గట్టు మండలం నేతంపల్లి గ్రామానికి చెందిన వారు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. గాయాలపాలైన వారిని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసు పత్రికి తరలించి చికిత్స నిర్వహించారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యం : సర్పంచ్



**ఊట్కూర్ :** గ్రామాభివృద్ధే లక్ష్యమని తిప్రాస్‌పల్లి సర్పంచ్ సుమంగళ, ఎంపీటీసీ రవి అన్నారు. ఆదివారం మండలంలోని తిప్రాస్‌పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనం వెనకాల రెండు, మూడు వార్డులలో గ్రామ పంచాయతీల నిధుల నుంచి సీసీ, డ్రైనేజ్ నిర్మాణ పనులను సర్పంచ్ , ఎంపీటీసీ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సమస్యలను గుర్తించి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సహకారంతో దశలవారీగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు సురేష్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాగుంటలో నీటి ఎద్దడి

- నీటి కోసం తంటాలు - ఇబ్బందుల్లో గ్రామస్తులు



**ధరూర్ :** కేటీదొడ్డి : నెలలు గడిచిన తాగేందుక నీరు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటన కేటీ.దొడ్డి మండలంలో నెలకొంది. కేటీదొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలో తాగు నీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి దాపురించింది. ఏకగ్రీవ పంచాయతీగా ఎన్నికైన పాగుంటలో నీటి సమస్య తీవ్రమైంది. ఎన్నికల సమయంలో అధికార దాహం కోసం గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానన్న హామీలను నెరవేర్చడంలో సర్పంచ్ పూర్తిగా విఫలమైనట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా సర్పంచ్ నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుండటంవల్లే గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఇంటింటికీ నీరందిస్తామన్న హామీ పాగుంటలో అమలుకు నోచుకోవడంలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దాదాపుగా ఓ కాలనీలో 30 నుంచి 40 కుటుంబాల వరకు తాగు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు , ప్రజా ప్రతినిధులు స్పందించి తాగు నీటి సమస్యను పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిని తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

# కోటకొండను మండలకేంద్రంగా ప్రకటించాలి

- సీపీఎం జిల్లా నాయకులు బాలప్ప



**నారాయణపేట టౌన్ :** కోటకొండను మండలకేంద్రంగా ప్రకటించాలని సీపీఎం జిల్లా నాయకుడు బాలప్ప, సీపీఐ (ఎంఎల్ )ప్రజా పంథా నాయకులు కాశీనాథ్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో 19 వ రోజు అభంగాపూర్ గ్రామపం చాయతీలో గల నెములపల్లి గ్రామానికి చెందిన సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ నాయకులు కార్యకర్తలు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షకు రామాంజనేయులు అధ్యక్షత వహించగా దీక్షలను సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ.రాము , బీజేపీ రాష్ట్ర నాయకులు కెంచే శ్రీనివాస్, కోటకొండ గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి మండల సాధన సమితి నాయకులు బీ.యాదగిరి దీక్షలో కూర్చున్న వారికి దండాలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలకు మద్దతుగా సీపీఎం జిల్లా నాయకులు బాలప్ప, సీపీఐ (ఎంఎల్ )ప్రజా పంథా నాయకులు కాశీనాథ్ , బీజేపీ నాయకులు చెన్నప్పయాదవ్‌లు మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే కొత్తగా కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలన్నారు. ఇందుకు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి స్పందించాలని కోరారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా జిల్లాలు, మండలాలను ఏర్పాటు చేశారని, కోటకొండ తప్పకుండా మండలం అవుతుందని ఈ ప్రాంత ప్రజలు సంతోషపడ్డారని, కానీ మండలాల పునర్విభజన 2017 నుంచి ఇప్పటివరకు మండలం వస్తుందని అధికారులు, ప్రజా ప్రతినిధులపై పెట్టుకున్న ఆశలు నిరాశకు గురిచేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మేల్కొనకపోతే..మరెప్పుడూ కోటకొండ మండలం కాదని.. మండల ఏర్పాటును అడగకపోతే ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిన వారమవుతామన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న రాజకీయ పక్షాలు సర్పంచులు ,ఎంపీటీసీలు , విజ్ఞాన వేత్తలు, యువకులు తమతమ జెండాలు, ఎజెండాలు పక్కనబెట్టి కోటకొండ మండల సాధనే ఏకైక లక్ష్యంగా కోటకొండ మండల సాధన సమితిని ఏర్పాటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ప్రైమరీ స్కూల్, హై స్కూల్, రెండు ప్రైవేటు పాఠశాలలు, ఎస్ఎస్సి సెంటర్, ఎస్బీఐ బ్యాంక్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,ఆయుర్వేదిక్ హాస్పిటల్, వెటర్నరీ సబ్ సెంటర్, టెలిఫోన్ ఎక్స్చేంజ్, పోస్టాఫీస్, గురుకుల పాఠశాల, వారాంతపు సంత తదితర అవకాశాలు ఉన్నాయి. మండల కేంద్రంగా ప్రకటిస్తే తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌తో పాటువిద్యాపరమైన కాలేజీలు, వ్యవసాయ శాఖ కార్యాలయం, తదితర కార్యాల యాలు మన సమీపంకు వచ్చి మనకు అందుబా టులో ఉంటాయని పేర్కొన్నారు. కోటకొండ గ్రామా నికి ఎటు చూసినా.. మండల కేంద్రాలు కోయిల కొండ, ధన్వాడ, నారాయణపేట, దామరగిద్ద, మద్దూ రు, చుట్టూ ఎటు చూసినా 20 కిలోమీటర్ల దూ రంలో ఉన్నాయన్నారు. ఈ ప్రాంత ప్రజల అభి వృద్ధిని కాంక్షిస్తూ మండల ఏర్పాటుకు స్థానిక ఎ మ్మెల్యే చొరవ చూపాలని కోరారు. మండల సాధన సమితి కోకన్వీనర్ ప్రవీణ్ ఎదురేంటి నరసింహులు, జిల్లా కార్యదర్శి ప్రతాప్ ,వెంకట్రాములు , గ్రామానికి చెందిన విద్యావంతులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు



**నారాయణపేట టౌన్ :** అనివార్య కారణాలతో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రావొద్దని పేర్కొన్నారు.

## వేలాడుతున్న విద్యుత్ తీగలు

- పొంచి ఉన్న ప్రమాదం





**ధన్వాడ :** వేలాడుతున్న విద్యుత్ తీగలతో ప్రమాదం పొంచి ఉంది.

గత ముప్పై ఏళ్ల కిందట పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు పైకి ఉండేవని, ప్రస్తుతం చేతికందే ఎత్తులో కిందకు వేలాడుతుండటంతో ప్రమాదం పొంచి ఉందని అందేరి ఎల్లప్ప ఆవేదన వ్యక్తం చేశాడు. పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలతో మనుషులు, పశువులకు ప్రమాదం చోటుచేసుకునే అవకాశాలు లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు వేలాడు తున్న విషయాన్ని హెల్పర్, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. గతంలో కొంత దూరంలో ఏర్పా టు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పశువులు, ఎద్దులు మృత్యువాత పడినట్లు తెలి పారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతు ఎల్లప్ప కోరారు.అలాగే మండల కేంద్రంలోని ఎనిమిదో వార్డులో పీ. శశిరేఖ ఇంటి సమీపం నుంచి విద్యుత్‌లైను తీసుక పోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచు కొస్తుందోనని ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని ఇండ్లలో నివాసం ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ విషయంపై విద్యుత్ శాఖఅధికారుల దృష్టికి తీసుకు వచ్చిన పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. వెంకటేష్ మాట్లాడుతూ పీ. శశిరేఖ ఇంటి సమీపం నుంచి తీసు కెళ్లిన విద్యుత్‌లైను మార్చాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. లేని పక్షంలో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు.

# రక్తదానం చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే అబ్రహం



**అయిజ :** రక్తదానం చేయడం అభినందనీయం అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం అన్నారు. ఆదివారం కీర్తి.శే.పీ తిరుమల రెడ్డి జయంతి సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకపురం రాముడు ఆధ్వర్యంలో మండలంలోని సంకపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం, బీ ఆర్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు డా.వీ. ఎం. అజయ్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యవసర స్థితిలో ఉన్న రోగికి రక్తం అవసరం ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాద ఘటనల్లో గాయపడి సకాలంలో రక్తం అందక చనిపోయే వారు అధికసంఖ్యలో ఉంటున్నారని అన్నారు. యువకులు రక్తదానం చేయడంతో ఆరోగ్యం మరింత మెరుగుగా ఉంటుందని తెలిపారు. కీర్తి.శే.పీ.తిరుమల్‌రెడ్డి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు .అంతకుముందు ఆ యన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు . రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులు, ఆశా కార్యకర్తలకు హైజెనిక్ కిట్స్ పంపిణీ చేశారు.పెద్ద ఎత్తున రక్తదానం చేసినవారిలో బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీ ఆర్ ఎస్ నాయకులు , అజయ్, అన్న సేవా దళం సభ్యులు, రాముడన్నసైన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ కేశవ్



**ధరూర్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ సూచించారు. ఆదివారం గద్వాల పట్టణంలోని 27వ వార్డ్ మున్సిపాలిటీలోని చొక్కాంబావి, పలు వార్డులలో డ్రైనేజీలు, ప్రధాన మురుగు కాలువలో పేరుకుపోయిన చెత్తచెదారం తొలగింపు పనులను మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్ మురళి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పారిశుధ్యకార్మికులతో దగ్గర ఉండి మురుగు కాలువలు బావిని శుభ్రం చేయించినట్లు పేర్కొన్నారు. వార్డులలో ప్రతి ట్రీ పార్కులో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు ముందస్తుగా చేపడుతున్నట్లు తెలిపారు.ఇంటి పరిస రాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మురుగు కాలువలు ఎప్పటికి అప్పుడు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ను చల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని జవాన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ నర్సింహా,బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌స్వామి, వెంకటేష్ , వడ్డేకృష్ణ , చిన్న, మున్సిపాలిటీ అధికారులు , మన్సూర్ రెహమాన్ , రంగన్న జవాన్లు , పారిశుధ్యకార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మహా ర్యాలీని జయప్రదం చేయండి




**ధరూర్ :** జూన్ 4న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాదులో జరిగే వీరశైవ లింగాయత్ మహా ర్యాలీని విజయవంతం చేయాలని వీఎల్‌పీ రాష్ట్ర కార్యదర్శి బీజాపూర్ ఆనంద్ కోరారు. ఆదివారం మండలకేంద్రంకు చెందిన డీ ఆర్ శ్రీధర్‌ను కలిసి కోరారు. అదేవిధంగా దోర్నాల, మన్నపురం, చిన్నచింతరేవుల, పెద్ద చింతరేవుల , రేవులపల్లి ఉప్పేరు, నాగర్ దొడ్డి , నెట్టెంపాడు , అల్లపాడు గ్రామాల్లో సన్నాక సమావేశాలు ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ ఐక్యత, రాజకీయ ,ఆర్థిక , సామాజిక చైతన్యం , సముచిత స్థానం కల్పించేందుకు రాజకీయ పార్టీలు కనువిప్పు కోసం వీరశైవ లింగాయత్ మహా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్4న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాదులో జరిగే మహార్యాలో పల్లె పల్లెనుంచి వీరశైవ లింగాయత్‌లు తరలివచ్చి విజయ వంతం చేయాలని కోరారు. వీ ఎల్ పీ జిల్లా అధ్యక్షుడు గట్టు సురేష్ మాట్లాడుతూ వీరశైవ లింగాయత్, లింగ బలిజలకు నేటికీ ఓబీసీ రాలేదని, దీంతో విద్య, ఉద్యోగ , ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓబీసీ సాధన కొరకు వీరశైవలింగాయత్ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు నిర్వహిస్తున్న వీరశైవలింగాయత్ మహా ర్యాలీ విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీ ఎల్ పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బసవేశ్వర మాట్లాడుతూ వీరశైవ లింగాయత్‌లు ఆర్థికంగా వెనుకబాటుగా గుర్రై హెహాటల్స్, చిరు వ్యాపారులుగా, రైతు కూలీలు, నిరుపేదులుగా జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వీరిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల నాయకులు డియర్ శ్రీధర్ జగదీష్, సురేష్ , రాజశేఖర్, మల్లేష్ , గద్వాల పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు ఆకుల నాగేశ్వర్ , కార్యదర్శి బీజాపూర్ వీరేష్, యువజన సంఘనాయకులు శెట్టి అమరేష్ , వన్నవాడ రమేష్ , ధరూర్ మం జు, గాజుల తిరుమలేష్ , వీరభద్రప్ప , సూరి , బీజాపూర్ నాగశివుడు , నందిన్నె వీరేష్ పాల్గొన్నారు.

## సురవరం ప్రతాప్‌రెడ్డికి ఘన నివాళి

**నారాయణపేటటౌన్ :** రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో సూరవరం ప్రతాప్‌రెడ్డి జయంతి వేడుకలను ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని కృష్ణగోకులం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురవరం ప్రతాప్‌రెడ్డి చిత్రపటానికి సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సభ్యులు మధుసూదన్ రెడ్డి, చెన్నా రెడ్డి , ప్రతాపరెడ్డి ,కృష్టారెడ్డి ,రాఘవరెడ్డి, రాంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

